విశాలాంధ్ర

బుధవారం 25, అక్టోబర్ 2023

బాలాజీ హాస్పిటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే బుర్ర

విశాలాంధ్ర-పామూరు : పట్టణానికి చెందిన ఉపాధ్యాయులు గద్దె సుధాకర్ కుమార్తె డాక్టర్. హేమసుధ స్థానిక అనిల్ గార్డెన్ ఫంక్షన్ హాల్ ప్రక్కన నూతనంగా ఏర్పాటు చేసిన బాలాజీ హాస్పిటల్‌ను సోమవారం కనిగిరి శాసనసభ్యులు బుర్ర మధు సూదన్ యాదవ్ ప్రారంభించారు. జిల్లా కేంద్రానికి మారుమూల ప్రాంతమైన పామూరులో వైద్యశాల ఏర్పాటు చేసి ఈ ప్రాంత ప్రజలకు వైద్యసేవలు అందించేందుకు ముందుకు రావడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి రెడ్డి, వైసీపీ మండల యువజన అధ్యక్షులు పట్టణ ఉప సర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, ఎంపీటీసీలు ఆకుపాటి వెంకటేష్, నీరుకట్టు నాయబ్ రసూల్, పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ప్రకాశం జిల్లా

50 వేలు విరాళం ఇచ్చిన దోర్నాల ఉప సర్పంచ్ రసూల్

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : దోర్నాల సేఫ్టీ డ్రైవర్స్ అసోసియేషన్ సంక్షేమ నిధికి 50 వేల రూపాయలు ఆర్థిక సాయం చేసిన దోర్నాల మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ డీ.రసూల్ సహాయనిధికి అందజేశారు. దోర్నాల మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్ దూదేకుల రసూల్ పాల్గొని కేక్ కట్ చేసి 50 వేల నగదును అసోసియేషన్ అధ్యక్షులు షేక్షావలికి అందజేసారు. మండలంలోని ఎవరైనా ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతున్న బీద కుటుంబాలకు ఆర్థిక సహా యాన్ని అందించి, చేయూతను అందిస్తున్న దోర్నాల ఉప సర్పంచ్ దూదేక రసూల్‌కు డ్రైవర్స్ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు సుబ్బయ్య, జనరల్ సెక్రటరీ రమేష్ యాదవ్, సభ్యులు తదితరులు పాల్గొని ఉపసర్పంచ్ రసూల్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

యాదవ సంఘం మండల అధ్యక్షులుగా మూర్తయ్య

విశాలాంధ్ర-దొనకొండ: దొనకొండ మండలం యాదవ సంఘం అధ్యక్షులుగా వద్దిపాడు గ్రామానికి చెందిన పొన్నె బోయిన మూర్తయ్య ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కుర్రా శ్రీనివాసరావు యాదవ్, జిల్లా అధ్యక్షులు చవల రమేష్ యాదవ్ తమను ఈ అధ్యక్ష పదవికి ఎంపిక చేసినట్లు మూర్తయ్య తెలిపారు. యాదవ సోదరుల సమస్యల పరిష్కారానికి, అభివృద్ధికై తమ వంతు కృషి చేస్తానని మూర్తయ్య తెలిపారు.

దారపనేనిని పరామర్శించిన మేకపాటి, కదిరి, చింతలచెరువు

విశాలాంధ్ర-పామూరు : కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ఇటీవల స్వల్ప అస్వస్థకు గురై హైదరాబాదులోని కార్పొరేట్ సిటీజన్ హాస్పిటల్ నందు స్టంట్ వేయించుకొని సంపూర్ణ ఆరోగ్యంతో తమ నివాసానికి చేరుకు న్నారు. ఈ విషయం తెలుసుకున్న ఉదయగిరి శాసన సభ్యులు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, కనిగిరి మాజీ శాసన సభ్యులు కదిరి బాబురావు, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చింతల చెరువు సత్యనారాయణ రెడ్డి, కదిరి బాబురావు విద్యాసంస్థల చైర్మన్ కదిరి పార్థసారథిలు హైదరాబాద్ నిహారిక ఇంటర్ లేక్ లోని దారపనేని చంద్రశేఖర్ స్వగృహంలో పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. దారపనేని పరామర్శించిన వారిలో కొత్తగూడెం, విజయవాడ, గుంటూరు, మధువన్ గ్రూప్ ఆఫ్ హోటల్స్ అధినేత కాకోల్లు నాగేశ్వరరావు, పుట్టమ నాయుని పల్లె మాజీ ఎంపీటీసీ రాయవరపు ఝాన్సీ, తదితరులు ఉన్నారు.

టీడీపీ నాయకులకు పోలీసులు నోటీసులు

విశాలాంధ్ర-వెలిగండ్ల : తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకట రెడ్డికి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డిని, యద్దనపూడి సాల్మన్ రాజ్, కొండు భాస్కర్ రెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు కర్నాటి భాస్కర్ రెడ్డి, తదితరులను వెలిగండ్ల పోలీసులు సోమవారం నోటీసులు ఇచ్చారు. టీడీపీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఎవరి గృహాల్లో వారు కరపత్రాలను కాల్చి వేయాలనే కార్యక్రమం తీసుకున్నందున పోలీసులు ముందస్తు నోటీసులు ఇవ్వడం సరికాదని ఆయన అన్నారు. రాష్ట్రాన్ని నియంతృత్వం వైపుకి తీసుకెళ్తున్నారని రాక్షస పాలన నడుస్తుందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని అదుపు చేయకపోతే ప్రజలకు స్వేచ్ఛ కోల్పోతారని ఈ సందర్భంగా ప్రజలను కోరారు.

జనసేన జెండాను ఆవిష్కరించిన స్వాములు

విశాలాంధ్ర-దర్శి : దర్శి మండలం తానం చింతల గ్రామంలో అంగ రంగ వైభవంగా జనసేన జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆమంచి స్వాములు, దర్శి నియోజక వర్గ జనసేన నాయకులు వరికూటి నాగరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వాములు మాట్లాడుతూ జనసేన పార్టీ కలిసి వచ్చే ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు చెప్పారు. జగన్మోహన్‌రెడ్డిని ఓడించేందుకు రెండు పార్టీలు కలిసి పోటీ చేయను న్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దర్శి జనసేన నాయకులు షేక్ ఇర్షద్, పెద్ద ఎత్తున జన సైనికులు, వీర మహిళలు తానం చింతల గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆయుధ పూజా నిర్వహణ

విశాలాంధ్ర-ముండ్లమూరు : విజయదశమి పురస్క రించుకొని ముండ్లమూరు పోలీస్ స్టేషన్‌లో మంగళ వారం ఎస్సై యు వి కృష్ణయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎస్సై ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్‌లో యుధాలకు వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ పవన్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ వెంకటే శ్వర్లు, మరియా బాబు, అంజి బాబు, మహేష్, శ్రీనివాసరావు, సూరిబాబు, ఏసుబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

జగన్నాసుర రావణ దహనం

విశాలాంధ్ర-దర్శి : దర్శిలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద దేశం చేస్తుంది రావణ దహనం మనం చేద్దాం జగనాసుర దహనం అంటూ సైకో పోవాలి అనే నినాదాలతో రాసిన పత్రాలు దహనం చేశారు. ఈ కార్య క్రమం మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాపారావు మాట్లాడుతూ సైకో పోవాలి అనే నినాదంతో తెలుగుదేశం పార్టీ ముందుకు వెళుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు యాదగిరి వాసు, వైస్ చైర్మన్ తలారి కోటయ్య, బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి బెల్ల శ్రీను, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ నారపుశెట్టి మధు, పార్టీ నాయకులు పారా గాలెయ్య, కత్తి నాగేశ్వరరావు, దినకర్ కోటయ్య, దేవా, చంద్ర, సతీష్, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమల బ్రహోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అన్నా దంపతులు

విశాలాంధ్ర-గిద్దలూరు : కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహోత్సవాల్లో శాసన సభ్యులు అన్నా రాంబాబు ఆయన ధర్మపత్ని దుర్గ కుమారి సోమవారం పాల్గొన్నారు. వేద పండితుల ఆశీర్వాదంతో శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహోత్సవాల్లో చివరి రోజు శ్రీ వరాహస్వామి ఆలయం వద్ద గల స్వామి పుష్కరిణిలో జరిగే శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారికి, శ్రీ చక్రత్తాళ్వార్‌కు స్నపన తిరుమంజనం, చక్రస్నానం కార్యక్రమంలో ఎమ్మెల్యే అన్నా దంపతులు పాల్గొన్నారు. ఆయన వెంట బంధువులు, సన్నిహితులు తదితరులు దైవ దర్శనం చేసుకున్నారు.

శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన గంగసాని, యాదాల

విశాలాంధ్ర-పామూరు : పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో దసరా ఉత్స వాలు నవరాత్రులు నిర్వహించారు. ఈ సంద ర్భంగా మంగళవారం జరిగిన ప్రత్యేక పూజలో వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని హుసేన్ రెడ్డి, వైసీపీ మండల యువజన అధ్యక్షులు, పట్టణ ఉప సర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్, మాజీ వైసీపీ పువ్వాడ రాంబా బులు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏల్చూరి కొండలరావు, విశ్వనాధుని సత్యనారాయణ (మణికంఠ స్వామి), గట్ల విజయభాస్కర్ రెడ్డి, కందుల శ్రీనివాసులు రెడ్డి, పాల్గొన్నారు.

పక్కదారి పడుతున్న రేషన్ బియ్యం

- డీలర్ల నుంచే రేషన్ బియ్యం దోపిడి
- వారి వద్ద రూ.14కు కొనుగోలు
- బయట రూ.24కు విక్రయం
- చాటుమాటు వ్యవహారం కాదు లూటీ అంటున్న డీలర్లు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : సంతనూతలపాడు నియోజకవర్గం లో రేషన్ బియ్యం లూటీపై డీలర్లు లబోదిబోమంటున్నారు. చేసేది 'అక్రమ వ్యాపారం కావడంతో బయట చెప్పుకోలేక గుట్టుగా బాధను వెల్లబోసుకుంటున్నారు. నియోజకవర్గంలో 'సర్వాంతర్యామి' కి సర్వం సమర్పించుకోవాల్సి వస్తోందని వెక్కి వెక్కి ఏడుస్తున్నారు. బయట ధర కంటే తక్కువకే రేషన్ బియ్యం అనివార్యంగా అమ్ముకో వాల్సి వస్తోందని ఆవేదన చెందుతు న్నారు. తమ ధర తమకు వస్తే ప్రజ లకు కూడా కనీసం రెండు రూపా యలు ఎక్కువ ధర ఇస్తాం కదా.! అంటూ తమ గోడు వెల్లబోసుకుం టున్నారు. ఆ కథాకమీషన్ ఏమిటో చూద్దాం..!. ప్రభుత్వం అందించే రేషన్ బియ్యాన్ని కార్డులు ఉన్న వాళ్లు అందరూ తీసుకొనే పరిస్థితి ఉండదు. నాణ్యమైన బియ్యాన్ని తినే వాళ్లు రేషన్ బియ్యాన్ని బయట విక్రయిస్తుంటారు. వీటిని డీలర్లు, ఇత రులు సైతం కొనుగోలు చేసి వాటిని మధ్యవర్తుల కొంత అధిక ధరకు విక్రయించుకొనేవారు. ఆ తర్వాత అవి పాలిష్తై మార్కెట్లో కల్తీకి వెళ్లేవి. గత ప్రభు త్వాల్లో ఇలాంటి తంతే జరిగేది. అయితే గత ప్రభుత్వ హయాంలో దందాలో ప్రజాప్రతి నిధుల భాగస్వాములయ్యే తక్కువే ఉండేది. అయితే ప్రస్తుతం పరిస్థితి మారింది. సంతనూతల పాడు నియోజక వర్గంలో అంతా 'సర్వాంతర్యామి' కనుసన్నల్లోనే జరుగుతుండడం గమనార్హం.

కిలోకురూ. 10 సర్వాంతర్యామికే... : ప్రస్తుతం ప్రజల వద్ద నుంచి రేషన్ బియ్యాన్ని డీలర్లు రూ.11కు కొనుగోలు చేస్తున్నారు. వీరి వద్ద నుంచి సర్వాంతర్యామి అనుచరులు రూ.14కు కొనుగోలు చేస్తున్నారు. వీటిని రూ.24కు ప్రాసెస్ చేసే మిల్లులకు వీరు అమ్ముకుంటు న్నారు. ఇక్కడ ఒక్కో కిలోకు రూ. 10 సర్వాంతర్యామికి, ఆయన అను చరులకు ముడుతున్నాయి. దీంతో వీరిపై డీలర్లలో అసంతృప్తి తీవ్రంగా పెరిగిపోతోంది. ఇతర నియోజక వర్గాల్లో తమ వద్ద నుంచి రూ.18కి కొనుగోలు చేస్తుంటే ఇక్కడ మాత్రం రూ.14కు మించ దం లేదని డీలర్లు వాపోతున్నారు. వీరిని కాదని, బయట ఎవరికైన బియ్యాన్ని విక్ర యిస్తే వెంటనే అధికారులుదాడులు చేయించి. అక్రమ కేసులు పెడుతు న్నారని ఆవేదన చెందుతు న్నారు. తమ ధర తమకు ఇస్తే తాము కూడా కిలో రూ.2 అదనంగా ప్రజ లకు చెల్లించి కొనుగోలు చేస్తామని పేర్కొవడం గమనార్హం.

బియ్యం ఇవ్వొదు.. డబ్బే ఇవ్వండి : రేషన్ డీలర్లు మిగిలిన బియ్యాన్ని అమ్ముకోవడం అన్ని ప్రభుత్వాల్లో జరిగేదే. అయితే పేదలకు బియ్యం పంపిణీ ముగిశాక, మిగిలిన బియ్యానే నల్లబజారుకు విక్రయించే వారు. ఇప్పుడు మాత్రం బియ్యం పేదలకు ఇవ్వకుండానే పక్కదారి పట్టిస్తున్నారు. వీలైనంత తక్కువ మందికి మాత్రమే రేషన్ బియ్యం విక్రయించాలని డీలర్లపై ఒత్తిడి పెరిగింది. ఎన్ని కిలోల బియ్యాన్ని మిగిల్చుకుంటే అన్ని రూ.10లు నేరుగా తమకు కమీషన్ వస్తుండ డంతో రేషన్ డీలర్లు బియ్యం విక్రయించకుండా ఒత్తిడి చేస్తు న్నారు. బియ్యం బదులు నగదే ఇవ్వాలని హుకుం జారీ చేస్తు న్నారు. దీంతో అనివార్యంగా పేదో డికి అందాల్సిన బుక్కెడు బువ్వను సర్వాంతర్యామి కూడా సర్వాంత ర్యామే భోంచేస్తున్నాడు.

అన్ని సొంత వాహనాల్లోనే... :- ఈ అక్రమ వ్యాపారానికి ఇతరులపై ఆధారపడడం బదులు సొంత వాహ నాల ద్వారానే చేస్తున్నారు. నియోజ కవర్గంలో బియ్యం ఎగుమ తుల కోసం ఓ లారీ, రేషన్ డీలర్ల నుంచి బియ్యం సేకరించేందుకు నాలుగు చక్రాల ట్రాలీ ఆటోలను సొంతగానే సమకూర్చుకున్నారు. వీటి నిర్వహణ కోసం మండలానికి ఒక 'బినామీ'ని సైతం ఏర్పాటు చేసుకున్నారు. నికరంగా నియోజక వర్గం నుంచి ప్రతి నెల రూ.20 లక్షలు సర్వాంత ర్యామికి ఇవ్వగా, మిగిలినది బినా మీలు పంచుకుంటున్నారని పలు వురు డీలర్లు పేర్కొంటున్నారు.

సైకిల్ యాత్రను విజయవంతం చేయండి

ఎస్సీ సెల్ నాయకులు గోన వెంకటయ్య

విశాలాంధ్ర-వెలిగండ్ల : తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుని అక్రమ అరెస్టులను నిరసిస్తూ టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎమ్మెస్ రాజు తలపెట్టిన సైకిల్ యాత్ర విజయవంతం చేయాలని మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గోన వెంకటయ్య పిలుపు నిచ్చారు. మంగళవారం వెలిగండ్ల టీడీపీ కార్యాలయంలో మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకట్‌రెడ్డి అధ్యక్షతన సైకిల్ యాత్ర విజయవంతం కావాలని సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ అధ్యక్షులు వెంకటయ్య మాట్లాడుతూ అనంతపురం అంబేద్కర్ విగ్రహం నుండి అమరావతి అంబేద్కర్ విగ్రహం వరకు సైకిల్ యాత్ర జరుగుతు న్నందున బుధవారం ఉదయం 10 గంటలకు కనిగిరి చేరుకుంటుందని టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఉగ్ర నరసింహారెడ్డి సారథ్యంలో అమరావతి గ్రౌండ్ నందు సమావేశం నిర్వహిస్తున్నందున మండలంలోని అన్ని గ్రామాల్లో ఎస్సీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని దళితులపై జరుగుతున్న దాడులను దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు కర్నాటి భాస్కర్ రెడ్డి యద్దనపూడి సాల్మన్ రాజ్ క్లస్టర్ ఇన్‌ఛార్జ్ కారంపూడి వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు మొటాటి సుబ్బారెడ్డి, కొండు భాస్కర్ రెడ్డి, ఐటీడీపీ గోన దేవా మాజీ సర్పంచ్ కట్టుకూరి మాదారు, తిరుపతి రెడ్డి, మనోహర్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశంతోనే సాధ్యం

టీడీపీ ఇన్‌ఛార్జ్ ముత్తుముల

విశాలాంధ్ర-కొమరోలు : నాలుగున్నర ఏళ్ళ వైసీపీ పాలనలో అన్నీ రంగాల్లో నష్టపోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశంతోనే సాధ్యం అని గిద్దలూరు టీడీపీ ఇన్‌ఛార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ కొమరోలు మండలం అలసందల పల్లె గ్రామంలో ఏర్పాటు చేసిన బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకి గ్యారెంటీ మరియు బాబుతో నేను కార్యక్రమంలో పాల్గొన్న అశోక్‌రెడ్డి గ్రామంలో ఇంటింటికి తిరిగి మహిళలకు ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం బహిరంగ సభలో వారు మాట్లాడుతూ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకపోగా ప్రజల పై ఆర్థిక భారాలు మోపుతూ ప్రజాధనాన్ని దోచుకుతింటున్నారన్నారు. రాష్ట్ర అభివృద్ధి చేసిన టీడీపీ అధినేత చంద్రబాబు గారి పై అక్రమ కేసులు పెట్టి రాజ్యాంగ వ్యతిరేక పాలన చేస్తున్నాడని, గ్రామాల్లో అభివృద్ధి, సంక్షేమం జరగాలంటే ప్రజలంతా తెలుగుదేశం పార్టీకి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో బిజ్జం వెంకట రామి రెడ్డి, బిజ్జం రవీంద్ర రెడ్డి, ముత్తుముల సంజీవ్ ర్ డ్డి,బిజ్జల తిరుమల రెడ్డి, వీరంరెడ్డి కృష్ణ మోహన్, బిజ్జమ్ రోషి రెడ్డి, కైప శివకాశి రెడ్డి, బైల చెన్నయ్య, బిజ్జం కైలాస్ రెడ్డి, బిజ్జం రామకృష్ణారెడ్డి, గొడి ఓబుల్ రెడ్డి,కైప భాస్కర్ రెడ్డి, మూల వెంకటారెడ్డి,నాయుడు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

27న మెగా విద్యుత్ లోక్ అదాలత్

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : ఉప్పు గుండూరు గ్రామంలోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఈ నెల 27న మెగా విద్యుత్ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు ఏఇ రమేష్ తెలిపారు. గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలపై ప్రజలు విద్యుత్ లోక్ అదాలత్ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించడం జరుగుతుందన్నారు విద్యుత్ శాఖ ఎస్ఇ సత్యనారాయణ, డిఇ శ్రీనివాసరావు, ఎడిఇ మోహన్‌రావు పాల్గొంటారన్నారు. విద్యుత్ వినియోగదారులు అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఏఇ కోరారు.

క్వారీలో ప్రమాదంలో కార్మికుడి మృతి

విశాలాంధ్ర-మార్కాపురం : పలకల క్వారీలో పనిచేస్తుండగా కొండ చరియలు విరిగిపడి ఉప్పు మల్లికార్జున (38) అనే కార్మికుడు ప్రమాదవశాత్తు మృతి చెందిన సంఘటన ఆదివారం మండలంలోని రాయవరం గ్రామ సమీపంలో జరిగింది. ఈ ఘటన గురించి సమాచారం తెలుసుకున్న రూరల్ ఎస్ఐ వెంకటేశ్వర నాయక్ సంఘటన స్థలానికి హుటహుటీన చేరుకొని కేసు నమోదు చేసి మృతికి దారి తీసిన వివరాలను సేకరించారు.

"ఆయుధ పూజ" నిర్వహించిన ఎస్పీ దంపతులు

విశాలాంధ్ర-ఒంగోలు : విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం ఒంగోలులోని జిల్లా పోలీస్ కార్యాలయంలో దుర్గామాత ఆశీస్సులకై పోలీసు ఆయుధాలు, వాహనాలకు నిర్వహించిన ఆయుధపూజ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పతి సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసారు. దుష్టశిక్షణ, శిష్ట రక్షణగా చెడుపై విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పండుగ సమయంలో ఆనవాయితీగా చేయు ఆయుధపూజను దంపతులైన ప్రకాశం, బాపట్ల జిల్లా ఎస్పీ లు సంప్రదాయక దుస్తులు ధరించి వేద మంత్రాల నడుమ శాస్త్రోక్తంగా, భక్తి శ్రద్దలతో, నిష్టతో ఘనంగా నిర్వహించారు. ఈ పూజలో పోలీస్ సిబ్బంది రోజువారీ చర్యల్లో ఉపయోగించే పలు రకాల ఆయుధాలతో పాటు మోటారు ట్రాన్సుపోర్ట్ విభాగంలోని వివిధ రకాల పోలీసు వాహనాలకు ఎటువంటి ఆటంకాలు ఎదురు కాకూడదంటూ ప్రార్థిస్తూ ప్రత్యేక పూజలు చేసి ప్రకాశం, బాపట్ల జిల్లాల పోలీసు అధికారులకు, సిబ్బంది మరియు ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భం గా ఎస్పీ మాట్లాడుతూ శక్తికి ప్రతీకగా నిలిచే దుర్గామాత సమక్షంలో మన జీవనానికి అవసరమైన వ్యవసాయ పనిముట్లు, వస్తువులు, ఆయుధాలను దైవంగా భావిస్తూ పూజించడం కృతజ్ఞతాభావాన్ని సూచిస్తుందని, ప్రతి ఆయుధం తనదైన శక్తి కలిగి ఉంటుందని అన్నారు. విజయాలను చిహ్నమైన ఈ విజయదశమి అందరికీ సుఖ సంతోషాలు కలిగించాలని, అన్ని రంగాల్లో విజయం చేకూర్చాలని ఆకాంక్షించారు. ఆయుధ పూజ అనేది పోలీసులు, భద్రతా దళాలకు అత్యంత ముఖ్యమైన పండగని, పోలీసులు దుష్ట శిక్షణ శిష్ట రక్షణకు కట్టుబడి ఉండాలని, శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ లేకుండా వ్యవహరించాలని, అన్ని

విషయాలలో విజయవంతంగా ముందుకు సాగుతూ జిల్లా పోలీస్ శాఖ మంచి పేరు ప్రతిష్టలు సాధించాలని ఆశిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పి (అడ్మిన్) కె.నాగేశ్వర రావు, ఏఆర్ ఏఎస్పి అశోక్ బాబు, డీఎస్‌బి డీఎస్పి బి.మరియాదాసు, ఒంగోలు డిఎస్పీ నారాయణ స్వామీ రెడ్డి, దిశ డిఎస్పీ శ్రీనివాసరావు, ఒంగోలు ట్రాఫిక్ డిఎస్పీ వి. శ్రీనివాసులు, ఏఆర్ డిఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐలు ధర్మేంద్ర బాబు, దుర్గా ప్రసాద్, భక్తవత్సల రెడ్డి, జగదీశ్, అజయ్ కుమార్, ఆర్ఐలు హరి బాబు, శ్రీ హరి రెడ్డి, సీతారామ రెడ్డి, ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

చెడుపై మంచి విజయమే దసరా

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : 'మనిషిలోని అరిషడ్వర్గాలు, చెడుపై సాధించే విజయమే అసలైన విజయ దశమి అని సంఘం సేవకులు మారెళ్ళ సుబ్బారావు అన్నారు. మంగళవారం అడపా రేశ్వన్ శ్రీకర్ జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాలతో నిర్వహించారు. సినిమా నటులు ధన్నారపు మస్తాన్ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ నేడు చిన్నారి తాతయ్య విశాఖ పట్నంలో న్యాయవాది పోకల వెంకట రామా రావు ఆధ్వర్యంలో. నగరంలోని అన్నార్తులకు శివం ఫౌండేషన్ నిత్య అన్నదాన సంచార వాహనం ద్వారా అన్నదానం నిర్వహించటం స్ఫూర్తిదాయకంగా ఉందన్నారు. స్టేట్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ మహబూబ్ మాట్లాడుతూ.. రేశ్వన్ శ్రీకర్ పుట్టినరోజు వారి కుటుంబ సభ్యులు ఆడంబరాలకు పోకుండా అనాధలకు అన్నదానం చేయడం అభినందనీ యమన్నారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కవి, కళాకారుడు డాక్టర్ మొగిలి దేవ, నాగాంజనేయులు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 8న రాష్ట్రవ్యాప్త విద్యా సంస్థల బంద్

- విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ చేస్తాం,
- ఛత్తీస్ ఘడ్ ప్రైవేటీకరణ వ్యతిరేకం అంటూ అమీషా ద్వంద వైఖరి ను ఖండించండి

విశాలాంధ్ర- ఒంగోలు : కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం 8న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. త్రిపురా ంతకంలోని సీపీఐ కార్యాలయం లో జరిగిన విలేకరుల సమావేశంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య జిల్లా ప్రధానకార్యదర్శి లక్ష్మారెడ్డి మాట్లా డుతూ అనేక త్యాగాలతో విద్యార్థి యువ జన నాయ కుల 32 మంది ప్రాణ త్యాగాలతో ఏర్పాటైన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణకు పూనుకోవడాన్ని నిరసిస్తూ జరుగు తున్న పోరాటం నవంబర్ 8 నాటికి వెయ్యి రోజులు అవుతున్న సందర్భంగా వామపక్ష విద్యార్థి యువజన సంఘాల ప్రత్యక్ష ఆందోళనలో పాల్గొనడంతో పాటు నవంబర్ 8వ తేదీ రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ కి పిలుపునిచ్చారు. లాభాలు వస్తున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయాలని ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఫ్యాక్టరీ అను బంధంగా గనులు కేటాయించక పోవడం సిగ్గుచేటన్నారు. ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షలాది మందికి ఉపయో గపడు తున్నా విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేస్తే చూస్తూ ఊరుకో మని హెచ్చరించారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ పోరాడిన అమరవీరుల త్యాగాలు స్ఫూర్తి తో విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం అన్ని వర్గాల ప్రజలు ఐక్యం చేస్తామన్నారు. కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు అయితే లక్షలాదిమంది నిరు ద్యోగులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని ఈ ప్రాంతంలో కరువు, వలసలు, ఆత్మహత్యలు తగ్గుతాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తం గా కడపలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి స్థానిక యువతికి ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నవంబర్ 8వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా కేజీ టు పేజీ వరకు జరిగే విద్యా సంస్థల బంద్‌కు ప్రతి ఒక్కరూ మద్దతు తెలిపి సహక రించాలన్నారు. కార్యక్ర మంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శివ నాగేంద్రబాబు, ఏఐఎస్ఎఫ్ మం డల నాయకులు అనిల్, తిరుపతి రవి శంకర్ పాల్గొన్నారు.

అన్నసంతర్పణ

- రాష్ట్ర మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతులు



విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ఒంగోలు లాయర్ పేట సాయిబాబా మందిరంలో విజయదశమి సందర్భంగా విశేష పూజలు నిర్వహించిన రాష్ట్ర మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు. విజయ దశమి సందర్భంగా ఒంగోలు లాయర్ పేట సాయి బాబా మందిరంలో భారీ అన్న సంతర్పణ ఘనంగా జరిగింది. రాష్ట్ర మాజీమంత్రి శిద్దారాఘవ రావు దంపతులు ఆధ్వర్యంలో జరిగిన అన్న సంతర్పణ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఏటా యధాతథంగా విజయదశమి నాడు మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో భాగంగా శిద్దా రాఘవరావు దంపతులు బాబా చిత్ర పటానికి పూజలు నిర్వహించి స్వహస్తాలతో అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు, ప్రజలు పాల్గొన్నారు. షిర్డీ సాయి కల్చరల్ మిషన్ సభ్యులు శిద్దా రాఘవరావు దంపతులకు స్వాగతం పలికి స్వామి వారి శేష వస్త్రాలు, తీర్థప్రసాదాలు, పుష్పమాలతో గౌరవించారు. ఆలయ అర్చకులు వేద ఆశీర్వదాలు అందచేశారు. ఈ సంధర్భంగా శిద్దా రాఘవ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు దసరా శుభాకంక్షలు తెలుపుతూ దసరా పండగ సంద్భంగా రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో వుండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. సాయి బాబా ఆశీస్సులతో గత కొన్ని సంవత్సరాలుగా విజయ దశమి నాడు అన్న సంతర్పణ కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో షిర్డీ సాయి కల్చరల్ మిషన్ కమిటీ సభ్యులుమల్లాది వెంకట సుబ్బలక్ష్మమ్మ,శ్రీధర్ రెడ్డి,డా.ప్రసాద రావు, గంజాం విజయ శివ కుమార్, మేడా జయరాజ్, వాసు సాయి రాజ్, సాయిబాబా,,చంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంలో సర్పంచులకు ప్రాధాన్యత లేదు

- అమలుకాని పంచాయతీల హామీలు
- పాలన తీరుపై ప్రజల నిలదీతలు
- సర్పంచుల్లోనూ తీవ్రఅసంతృప్తి
- కొందరికే మేలు... కేడర్‌కు కష్టాలు
- దిగజారిపోతున్న ఆర్థిక పరిస్థితి

విశాలాంధ్ర-పీసీపల్లి : గ్రామీణ ప్రాంతాల్లో సర్పంచులపైనే గెలుపు ఓటములు ఆధారపడి ఉంటాయని ప్రభుత్వాలు భావిస్తాయి. ఎన్నికలు తరుముకొస్తున్నాయి ప్రజల్లోకి వెళ్లాలి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు చెప్పాలి రానున్న ఆరు నెలలు కేడర్ జనంలో ఉండాలి. ఇందులో ముఖ్యమైన పాత్ర గ్రామీణ ప్రాంతాల్లో సర్పంచులు పోషించాలి. మరో ఛాన్స్ జగన్ ఎందుకు ఉండకూడదు. ఇటువంటి అంశాలపై ప్రజలను చైతన్య పరచాలి అంటూ ముఖ్యమంత్రి పార్టీ క్రియాశీల కేడర్‌కు హితబోధ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జెడ్పిటిసిలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు వీరితో పాటు సర్పంచులు రానున్న ఎన్నికల్లో కీలకం కానున్నారు. వైసీపీ ప్రభుత్వంలో సర్పంచులకు ప్రాధాన్యత లేదు లక్షల రూపాయలు ఖర్చుపెట్టి గెలుపొందారు అధికారంలోకి వస్తే ఖర్చులు కాస్తా వెనకేసుకొనవచ్చునని భావించారు అభివృద్ధి పనులు జరిగితే కష్టాలు తీరిపోతాయని ఆశలు పెట్టుకున్నారు. తీరా గెలుపొందిన తర్వాత సర్పంచులకు ప్రాధాన్యత అంతరించిపోయింది చేసిన పనులకు బిల్లులు లేవు ఆర్థిక సంఘం నిధులు కూడా ఇవ్వకుండా ప్రభుత్వం ఇతర పనులకు మళ్ళిస్తోంది అధికార పార్టీకి చెందిన సర్పంచులే తమ ప్రభుత్వంపై లోలోపల రగిలిపోతున్నారు పోనీ కేడర్‌కు మేలు జరిగిందంటే అదీ లేదు. కేవలం నేతలకు మాత్రమే మేలు జరుగుతుంది అక్రమ వసూళ్లు ఇసుక దందాలు వంటి చర్యలతో నేతలు కోట్లు పోగేసుకుం టున్నారు కేడర్ ను విస్మరిస్తున్నారు. దీనివల్ల స్థానిక నాయక త్వంపై కేడర్ గురువుగా ఉంది పట్టుమని రూ 25 లక్షల పెట్టి గ్రామాల్లో అభివృద్ధి చేయలేకపోయారు పంచాయతీల్లో ఎక్కడికక్కడ పనులు నిలిచిపోయాయి అదేమిటని గ్రామస్తులు సర్పంచు లను ప్రశ్నిస్తే వారు ముఖం చాటేసుకుంటూ తిరగా ల్సిన పరిస్థితి ఏర్పడింది. మరికొన్ని చోట్ల జగనన్న కాలనీలు కనీసం 20% కూడా పూర్తికాలేదు.

దిగజారుతున్న ఆర్థిక పరిస్థితి :- ఇదిలా ఉండగా సంక్షేమ పథకాలే గెలిపిస్తాయని ప్రస్తుత ప్రభుత్వం ధీమాతో ఉంది. పథకాల సొమ్ముతో ప్రజలు ఆ పూట మాత్రమే నెట్టుకొస్తున్నారనే నిజాన్ని ప్రభుత్వం విస్మరిస్తోంది. ఈ విషయం తెలిసినా మరికొన్ని పథకాలు మాటులో ప్రజలను కట్టిపడేయవచ్చునని భ్రమలో ప్రస్తుత ప్రభుత్వం నడుస్తోంది కానీ ప్రజలకు ఎప్పటికైనా భరోసా కల్పించేది భవిష్యత్తు భద్రత మాత్రమే జీవన ఉపాధి లేక ఆదాయాలు రాక వచ్చిన ఆదాయాలు చాలక చాలీచాలని పనులతో రాబడులు రాక అవస్థలు పడుతుంది ఈ క్రమంలో ఎన్నికల దగ్గర పడేలోపే ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాల వైపు దృష్టి సారించారు ఉద్యోగాలు వ్యాపారులు చదువులు అంటూ ఇతర దేశాలు పక్క రాష్ట్రాల వైపు పరుగులు పెడుతూ తమ భవిష్యత్తును వెతుక్కుంటున్నారు. ఇప్పటికే జిల్లాలో 30% పైగా యువత ఇతర రాష్ట్రాలలో ప్రక్కదేశాలలో ఉద్యోగ వ్యాపారాల్లో స్థిరపడి ఉండగా మరో కొంతమంది యువత అదే బాటలో పయనిస్తుంది స్నేహితులు బంధువుల సహాయంతోనైనా తమ కుటుంబాలకు ఓ భరోసా కల్పించుకోవాలని భావిస్తోంది.

నలుగుతున్న సొంత పార్టీ కేడర్... మదనపడుతున్న నేతలు :- ప్రస్తుత ప్రభుత్వంలో పదవులు అధికారం ఉన్నప్పటికీ ఆదాయ మార్గాలు మూసుకుపోవడంతో పార్టీ నాయకులు కేడర్ శ్రేణులు కుదేలవుతున్నారు. కొందరు పై స్థాయిలో ఉన్న నాయకులు బాగుపడుతున్నారేమో కానీ ద్వితీయ తృతీయశ్రేణి నాయకులు పూర్తి నిర్వేదంలో ఉన్నారు కార్యకర్తలు అయితే విసిగిపోయి ఉన్నారని స్పష్టంగా తెలుస్తోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేరలేదు అభివృద్ధి జరగటం లేదు వర్షాలు లేకపోవడంతో తాగు సాగునీటి కొరత ఏర్పడింది ఏది చేద్దామన్న నిధులు లేక చేయలేని పరిస్థితి. డ్రైనేజీలు శుభ్ర పరచడం లేదు పంచాయతీల్లో దోమల నియంత్రణకు ఫాగింగ్ ఊసే లేదు ఇటువంటి సమస్యలతో మళ్లీ జనంలోకి వెళ్లాలంటే ఎలా అంటూ పార్టీ శ్రేణులు పెదవి విరుస్తున్నారు జనంలోకి ఎలా వెళ్లాలన్న అంతర్మథనం వైసీపీ కేడర్లో నెలకొంది.

కోర్కెలు తీర్చే దుర్గమ్మ

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : భక్తుల కోర్కెలు తీర్చే అమ్మవారుగా మహిషాసుర మర్దిని అవతారంలో దర్శనమి చ్చారు. విజయదశమి సందర్భంగా మండలంంలోని పలు ఆలయాలు పండుగ శోభతో అలరించాయి. విద్యుత్ దీపాల అలంకరణ, పచ్చ తోరణాల నడుమ భక్తుల ప్రత్యేక పూజలతో దేవాలయాలు కళకళ లాడాయి. అమ్మనబ్రోలు, నాగులుప్పపాడులోని పోలేరమ్మ తల్లి దేవాలయాలలో అమ్మవారిని ప్రత్యేకాలంకరణతో భక్తులుకు దర్శనమిచ్చారు. ఉప్పుగుండూరు గ్రామంలోని ఆళ్వారాజుల వేణుగోపాల స్వామి, సుబ్రమణ్యేర స్వామి ఆలయాలలో ప్రత్యేక పూజలు చేశారు. అయ్యప్పస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన అమ్మవారికి భక్తులు నవరాత్రులను వైభవంగా నిర్వహించి మంగళవారం అమ్మవారిని మేళ తాళాల నడుమ గంగ స్నానానికి తోడ్కోని వెళ్ళారు. అయ్యప్ప భక్తజన బృందం ఏర్పాటు చేసిన కోలాటం ఆకట్టుకుంది.

అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం

విశాలాంధ్ర-కొమరోలు : గిద్దలూరు పట్టణంలోని ఓ ప్రైవేటు హాస్పిటల్లో కొమరోలు పట్టణ విద్యుత్ లైన్ మెన్ మాల్యాద్రి మేము ఉన్నాము సేవాసమితి ఆధ్వర్యంలో రక్తదానం చేశారు. వివరాల్లోకి వెళితే ఓ మహిళకు అత్యవసర పరిస్థితుల్లో బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో మేమున్నాం సేవాసమితి ద్వారా విషయం తెలుసుకున్న మాల్యాద్రి రక్తదానం చేశారు. ఆపత్కాలంలో స్పందించినందుకు పేషంట్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేమున్నాం సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు. ఎవరికైనా అత్యవసర పరిస్థితుల్లో రక్తం కావలిసిన, రక్తదానం చేయాలి అని ఆసక్తి ఉన్నవారు క్రింది నెంబరుకు సంప్రదించగలరు. చల్లా.అశోక్ రెడ్డి:-9959954610 మేమున్నాం సేవాసమితి

గువ్వల వెంకట్రావు గృహప్రవేశం

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరిలో ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి వైసీపీ నాయకులు గువ్వల వెంకట రావు గృహప్రవేశం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు వెంకట్రావుని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు వీరం రెడ్డి బ్రహ్మారెడ్డి, మూలె గోపాల్ రెడ్డి, దాదిరెడ్డి మాలకొండ రెడ్డి, మాజీ అంజుమన్ కమిటీ ప్రెసిడెంట్ షేక్ లతీఫ్, షేక్ మస్తాన్‌వలి, మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

జగనాసుర దహనం

విశాలాంధ్ర-కనిగిరి : దేశం చేస్తోంది రావణాసుర దహనం- మనం చేద్దాం జగనాసుర దహనం కార్యక్రమంను తెలుగుదేశం పార్టీ వినూత్న కార్యక్రమా నికి పిలుపు నిచ్చిన నేపథ్యంలో సోమవారం విజయదశమి సందర్భంగా పార్టీ శ్రేణులు అమరావతి గ్రౌండ్‌లో నిర్వహించారు. కనిగిరిలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సైకో పోవాలి అనే ప్రతులను దగ్ధం చేశారు. అరాచక, విధ్వంసక పాలన సాగిస్తున్న సైకో జగనాసురుడి పీడ పోవాలని కోరుతూ నిరసన చేశారు. సైకో జగన్ అనే చెడుపై మంచి అనే చంద్రబాబు సాధిం చబోయే విజయంగా ఈ దసరా పండగని అని టీడీపీ నాయకులు అన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తమ్మినేని శ్రీనివాస్ రెడ్డి, షేక్ ఫిరోజ్, చిరంజీవి, దొడ్డ వెంకటసుబ్బారెడ్డి, కోటా సురేష్ బాబు, గుడిపాటి అరుణ, బాలు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల పంపిణీ

విశాలాంధ్ర-దర్శి : దర్శి ప్రభుత్వ జూనియర్ కాలేజ్‌లో వైస్సార్ మెగా క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ విజేతలకు జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ శాసనసభ్యులు డాక్టర్ బుచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పోటీలు నిర్వహించారు. ఫైనల్ మంగళవారం విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. విజేతలకు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిలు బహుమతులు పంపిణీ చేశారు. మొదటి బహుమతిగా రూ 1,1116, రెండో బహుమతిగా రూ 60000 తృతీయ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వెంకాయమ్మ మాట్లాడుతూ వైయస్సార్ బి ఎస్ ఆర్ ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని క్రీడలు మానసిక ఉల్లాసం తో పాటు శారీరక దారుఢ్యం పెంపొందుకు పెంపొందించుకునేందుకు ప్రతి ఒక్కరు క్రీడలు పట్ల ఆసక్తిని కనబరచాలని ఆసక్తిని కనబరచాలని అన్నారు. శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక దసరా సందర్భంగా టోర్న మెంట్ నిర్వహిస్తున్నామని రెండు తెలుగు రాష్ట్రాల క్రీడా కారులు పాల్గొని ప్రతిభగల వారిని గుర్తించి బహుమతులు అందజేస్తున్నామన్నారు. ప్రతి ఏడాది సంక్రాంతికి ముగ్గులు పోటీలను నిర్వహిస్తున్నామని చెప్పారు.

ఫ్లెక్సీ ప్రింటింగ్ ప్రారంభించిన బూచేపల్లి :- దర్శి పొదిలి రోడ్‌లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియ ఏర్పాటు చేసిన రాజ ఫ్లెక్స్ ప్రింటింగ్ డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ మారుతున్న ఆధునిక యుగంలో ప్రతి కార్యక్రమానికి ఫ్లెక్సీ ఏర్పాటు చేస్తున్నారని అలాంటి ఫ్లెక్సీ పాయింట్ ఏర్పాటు చేయడం అన్నారు వినియోగదారులకు మంచి ఫ్లెక్సీలను తయారుచేసి ఇవ్వాల్సిన బాధ్యత చెప్పారు ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు, బూచేపల్లి అభిమానులు పాల్గొన్నారు.

విజయదశమి సందర్భంగా సాయిబాబా దేవస్థానంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి శ్రీ షిరిడి సాయిబాబా దేవస్థానములో మంగళవారం విజయదశమి బాబా 105వ పుణ్యతిథి కార్యక్రమం కన్నుల పండుగగా జరిగినది. ఉదయము కాకడా హారతి, అభిషేకము, పూజలు నిర్వహించారు. పది రోజుల నుండి జరుగుచున్న చండీ హెూమం పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ దంపతులు, మున్సి పల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, వాసవి సత్ర సముదాయం అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు, ఉభయ దాతలు పాల్గొన్నారు. అనంతరం శాశ్వత ఉభయ దాతలకు సామూహిక పూజలు నిర్వహించారు. భీమవరం వాస్తవ్యులు శ్రీ పిప్పళ్ళ ప్రసాద్ శ్రీ సాయి గానులహరి కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ జరిగినది. కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు దేవకి సుబ్రహ్మణ్యం,పెన్నా వెంకటేశ్వర్లు, ముచ్చర్ల ధర్మా రావు, మండ్ల వెంకటేశ్వర్లు, ఏసీ చెంచులు, శ్రీరామ్ మురళి, సంజీవయ్య, పాల్గొన్నారు.

బాలినేనికి దసరా శుభాకాంక్షలు తెలిపిన దద్దాల

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : దసరా పండుగ సందర్భంగా హైదరాబాదు నగరంలో మాజీ మంత్రివర్యులు బాలినేని శ్రీనివాస్‌రెడ్డిని మంగళవారం వారి స్వగృహం నందు హనుమంతునిపాడు మండల జడ్పీటీసీ మరియు దద్దాల చారిట బుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ దద్దాల నారాయణ, రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి బాలినేనిని మర్యాదపూర్వకంగా కలసి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

దుస్తుల పంపిణీ చేసిన బూచేపల్లి

విశాలాంధ్ర-దర్శి : దర్శి నగర పంచాయతీ జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ మాజీ శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి సందర్భంగా నగర పంచాయతీ పరిధిలో పని చేస్తున్న 95 మంది కార్మికులకు స్వీట్లు పంచిపెట్టారు. అదేవిధంగా బిల్డింగ్ వర్కర్స్‌కి స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వెంకాయమ్మ మాట్లాడుతూ దర్శి నియోజకవర్గంలో బూచేపల్లి సుబ్బారెడ్డి శాసనసభ్యునిగా కార్మికులకు ఆనవాయితీగా చేస్తున్నా మని శివప్రసాద్‌రెడ్డి శాసనసభ్యులుగా ఎన్నికైనప్పటి నుండి చేదోడు వాదో డుగా ఉంటూ పాల్పంచుకుంటు న్నారని చెప్పారు అదే విధంగా నియోజక వర్గంలో ట్రస్ట్, బూచేపల్లి సుబ్బారెడ్డి వెంకాయమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. అనంతరం నియోజకవర్గం చైర్మన్ వెంకాయమ్మ మాజీ శాసన సభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ దసరా శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెస్ రాజు సైకిల్ యాత్రను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు సైకో జగన్ రెడ్డి ప్రభుత్వం కక్షపూరితంగా అన్యాయంగా నిరాధారమైన ఆరోపణలతో అర్ధ రాత్రి అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ అందుకు నిరసనగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎంఎస్ రాజు అనంత పురం నుండి మంగళగిరి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం (అమరావతి) వరకు చేపట్టిన సైకిల్ యాత్రను కనిగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆహ్వా నిస్తూ ఆయన ఆదేశాల మేరకు బుధవారం ఉదయం 10 గంటలకు కనిగిరి పట్టణములోని అమరావతి గ్రౌండ్ కు చేరుకుంటుందని అక్కడ సమావేశం నిర్వహించ బడుతుంది కనుక మండలములోని తెలుగుదేశం పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు గ్రామ పార్టీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు క్లస్టర్ ఇన్‌ఛార్జ్ యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు టీడీపీ దళిత నాయకులు ఎస్సీ నాయకులు క్రియాశీలక కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అభిమానులు విరివిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, తెలుగుదేశం పార్టీ దళిత నాయకులు మురహరి నరసయ్య, టీడీపీ నియోజకవర్గ అధ్యక్షులు బలసాని కోటయ్య, హెచ్ఎంపాడు ఎస్సీ సెల్ అధ్యక్షులు మాసేపోగు ఎర్రయ్య తెలిపారు.

వైభవంగా దసరా పండుగ

గ్రామంలో ఊరేగుతున్న గరుత్మంతుడు

విశాలాంధ్ర-ముండ్లమూరు : దసరా పండు గను ముండ్లమూరు మండలంలోని పలు గ్రామాల ప్రజలు మంగళ వారం అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వివిధ ఆలయాల్లో స్వామివార్లు ప్రత్యేక అలంకర ణలో దర్శనమిచ్చారు. స్వామి వార్లకు భక్తులు పూజలు చేసి ప్రసాదాలు స్వీకరించారు. ముండ్లమూరు లోని రామాల యంలో ఉన్న గరుత్మంతుడు విగ్రహాన్ని ట్రాక్టర్ పై ఏర్పాటు చేసి గ్రామ పురవీధుల్లో తిరుగుతూ భక్తులకు దర్శనమి చ్చారు. భక్తులు స్వామివార్లకు వారు ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ పూజారి దుర్భాకుల నగేష్ శర్మ మంత్రో చ్చరణలతో పూజలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు సేకరించారు.

ఘనంగా దసరా పండుగ వేడుకలు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : విజయదశమి పండగను పురస్కరించుకొని మండల కేంద్రమైన పెద్ద దోర్నాలోని దేవాలయాలు మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వివిధ ఆలయాల్లో స్వామి వార్లు ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు. స్వామి వార్లకు భక్తులు పూజలు చేసి ప్రసాదాలు స్వీకరించారు. సోమవారం స్థానిక లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో పూజారు కొండవీటి సుదర్శన చార్యులు, కొండవీటి సాయి ఆచార్యులు, మల్లికార్జునపురం వద్ద అశ్విని కుమార్, ప్రత్యేక అలంక కరణ నిర్వహించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ దేవత అయిన పోలేరమ్మ గుడిలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. మంగళవారం మధ్యాహ్నాం అన్న సంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం సాయంత్రం అధిక లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో ఆలయ ఉత్సవ విగ్రహాన్ని ట్రాక్టర్ పై ఏర్పాటు చేసి గ్రామ పురవీధుల్లో తిరుగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు స్వామివార్లకు వారు ప్రత్యేక పూజలు చేశారు. మంత్రోచ్చరణలతో పూజ లు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఘనంగా విజయదశమి వేడుకలు

విశాలాంధ్ర-దొనకొండ: విజయదశమి వేడుకలను మండల ప్రజలు సోమ మంగళవారాల్లో జరుపుకున్నారు. స్థానిక ఆనంద ఆశ్రమంలో ఈశ్వరిదేవి మంగళవారం ఉజ్జయినీ మహాంకాళీ అలంకరణలో భక్తులకు దర్శనమివ్వగా భైరవానంద స్వామి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

సాయి శ్రీనివాస హాస్పిటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే బుర్ర

విశాలాంధ్ర-పామూరు : స్థానిక నెల్లూరు రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సాయి శ్రీనివాస హాస్పిటల్‌ను మంగళవారం కనిగిరి శాసన సభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి వైద్య వృత్తిలో రాణించి మారుమల ప్రాంతమైన పామూరు పట్టణము లో వైద్యశాలను ఏర్పాటు చేయటను అభినందించారు. నీ వర్గాల ప్రజలకు మంచి వైద్యాన్ని అందించి పేరు ప్రతిష్టలు పొందాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండలం అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షురాలు పువ్వాడి వెంకట సుజాత, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు వైసీపీ పట్టణం అధ్యక్షులు చాంద్ బాషా, గట్ల విజయ భాస్కర్ రెడ్డి, మండలం కో ఆప్షన్ సభ్యులు షేక్ కాజా నాయబ్ రసూల్, షేక్ షంషూర్, చేనికాల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న వైసీపీ సీనియర్ నాయకులు సీవీఆర్

విశాలాంధ్ర-గిద్దలూరు : స్థానిక కాశిరెడ్డి కుంట సమీపంలో వెలసిన శ్రీ కనకదుర్గమ్మ దేవస్థానంలో దసరా పండుగ సందర్భంగా శరన్నవరాత్రులు ఉత్సవాల్లో నియోజక వర్గ వైసిపి సీనియర్ నాయకులు చేరెడ్డి వెంకటేశ్వరారెడ్డి మంగళవారం అమ్మవారిని దర్శించుకు న్నారు. ఆలయ పూజారులు ఆయనకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లవేళలా సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఆయన వెంట వైసీపీ నాయకులు చేరెడ్డి జయరామిరెడ్డి,వైసీపీ నాయకులు ఉన్నారు.

దసరా శుభాకాంక్షలు సారె.వెంకట నాయుడు

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు మండల ప్రజలకు, విజయదశమి పర్వదినం సందర్భంగా స్థానిక జెడ్పీటీసీ సారే వేంకట నాయుడు ప్రతి ఒక్కరికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. లోక కంతకుడైన మహిషాసురుడిని జగన్మాత సంహరించిన ఒదుకు, దుష్ట శక్తులపై దైవ శక్తుల విజయానికి ప్రతీకగా మనం ఈ పండుగ జరుపుకుంటున్నామని, అమ్మవారి ఆశీస్సులు మీకు, మీ కుటుంబాలకు అండగా ఉండాలని, ప్రజలంతా సుఖ శాంతులతో, సిరి సంపదలతో తులతూగాలని, ప్రతి ఒక్కరికీ శుభం కలిగేలా జగన్మాత ఆశీస్సులు మెండుగా ఉండాలని, చేపట్టిన ప్రతి పని విజయవంతం కావాలని అమ్మవారిని కోరుకుంటూ కొమరోలు ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.

దసరాకు ప్రత్యేక పూజలు చేసిన జెడ్పీటీసీ కస్తూరి రెడ్డి దంపతులు

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం దసరా సందర్భంగా నవరాత్రులు తొమ్మిదవ రోజు శ్రీదేవి భూదేవి కళ్యాణ మహోత్సవంలో జెడ్పీటీసీ మడతల కస్తూరి రెడ్డి ఎంపీటీసీ హజరతమ్మ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కళ్యాణ మహోత్సవం అనంతరం స్వామివారి ఊరేగింపులో పాల్గొన్నారు.

భూ కుంభకోణాలపై న్యాయవిచారణ జరిపించాలి

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రకాశం జిల్లాతో పాటు రాష్ట్రంలో వివిధ చోట్ల జరుగుతోన్న భూ కుంభకోణాలలో బాధితులకు న్యాయం చేసేం దుకు సిట్టింగు జడ్జితో న్యాయవిచారణ జరిపిం చాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాస రావు ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. మంగళవారం నాడు ఒంగోలులో సుందరయ్య భవన్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రకాశం జిల్లాలో నకిలీ రిజిస్ట్రేషన్లు. నకిలీ స్టాంపు లతో సామాన్య మధ్య తరగతి ప్రజల ఆస్తులను కాజేస్తున్నా రన్నారు. సామాన్యులు, మధ్య తరగతివర్గాలు, ఎక్కడో విదేశాల్లో ఉన్నవారివి, అద్దెకు ఇళ్లు ఇచ్చిన వారివీ నకిలీ పత్రాలతో వారికే ఎసరు పెడుతున్నారన్నారు. అక్రమ పత్రాలతో ఆస్తులను కొల్లగొడుతు న్నారన్నారు. రాష్ట్రం లోనే ఈ సంఘటనలు సంచలనం కలిగిస్తున్నా యన్నారు. ఎమ్మెల్యేలు కూడా అక్రమ రిజిస్ట్రేషన్ల ప్రోత్సహిస్తూ పంచాయతీలు చేస్తున్నారన్నారు. వీటితో పాటు రైతుల భూములను వివిధ పరిశ్రమల పేరుతో తీసు కుని వాటిని బ్యాంకుల్లో పెట్టి రుణాలు తీసు కుంటూ వాటిని కూడా అమ్ముకుంటు న్నారని చెప్పారు. రిజిస్ట్రేషన్ శాఖ పనితీరు కూడా ఆందోళనకరంగా మారిందన్నారు. రిజిస్ట్రేషన్ సమయంలో అన్ని రకాల పత్రాలు సక్రమంగా ఉన్నాయో లేదో చూడకుండా చేస్తున్నారన్నారు. అవి సక్రమంగా లేకుంటే కోర్టులకు వెళ్లాలని సూచించడం కూడా విడ్డూరంగా ఉంద న్నారు. సాంకేతిక పరిజ్ఞానం వినియోగి స్తున్నా ఇలాంటి పద్ధతుల్లో రిజిస్ట్రేషన్లు సాగడం ఏమిటని ప్రశ్నించారు. బైజూస్‌కు వేలకోట్లు ఇచ్చామని చెబుతున్నారన్నారు. టోఫెల్ శిక్షణ పేరుతో కేటాయింపులు చేస్తున్నారన్నారు. ఇవన్నీ కార్పోరేట్ సంస్థల బాగోగుల కోసమేనా? అని ప్రశ్నించారు. వీటితో పాటు మద్యం ఇసుకలో వేలకోట్లు తరలిపోతు న్నాయనే ఆరోపణలు వస్తున్నాయ న్నారు. వాటి పైనా విచారణ జరపాల న్నారు. వేల కోట్లు కొందరి జేబుల్లోకి పోతుంటే జనంపై వివిధ పన్నుల రూపంలో భారాలు మోపుతు న్నారన్నారు. మద్యం అక్రమాలపై విచారణ జరపాలని రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి కేంద్ర హోం మంత్రిని కలిసి కోరారన్నారు. ఇప్పటికీ విచారణ లేకపోగా ఆమెకూడా మౌనంగా ఉన్నారన్నారు.అంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఈ వ్యవహా రంలో బాగస్వాములయ్యారా? లేక రాష్ట్రం చేసే పనులకు కేంద్రం వత్తాసు పలుకు తుందా? అని ప్రశ్నించారు. ఈ కుంబ'కోణాల్లో బీజేపీ పాత్ర కూడా ఉందన్నారు. వేలాది ఎకరాలు అధానికి ఇస్తున్నారన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రిని అదానీ కలిసినా రహస్యంగా ఉంచుతారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రాష్ట్రాన్ని శిథిలావస్థకు చేర్చుతున్నాయన్నారు. భూ ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండు చేశారు. జిల్లాలో కరువు తీవ్రంగా ఉన్నందున కరువు సహాయకచర్యలు చేపట్టాల న్నారు. తాగునీటి సమస్య తీర్చాల న్నారు. తాగునీటికి కేటాయి ంచిన 5 టీఎంసీలు చాలేలా లేవన్నారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25వేలు పరిహారం ఇవ్వాల న్నారు. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ తెలుగుదేశం శ్రేణులు చేస్తున్న నిరసనలపై పోలీసుల నిర్బంధాన్ని ఖండిస్తున్నామన్నారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి సయ్యద్‌హనీఫ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పూనాటి ఆంజనేయులు, జీవీకొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు పాల్గన్నారు.

దసరా నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీమంత్రి శిద్దా దంపతులు



విశాలాంధ్ర-దర్శి : దర్శి ఆర్యవైశ్య సంఘం ఆహ్వానం మేరకు వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో నిర్వహిస్తున్న దసరా నవరాత్రి ఉత్సవాల్లో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, లక్ష్మి పద్మావతి దంపతులు పాల్గొన్నారు. అమ్మవారికి పట్టు వస్త్రాలు అందించి అనంతరం ఆర్యవైశ్యులు నిర్వహించిన అమ్మవారి లడ్డు వేలంపాట కార్యక్రమంలో పాల్గొన్నారు. తదనంతరం అమ్మవారి నగరోత్సవం కార్యక్రమంలో పాల్గొని వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి తీర్థ ప్రసాదలను స్వీకరించారు. నవరాత్రి ఉత్సవాలకు వచ్చిన శిద్దా దంపతులను ఆర్యవైశ్య సంఘ నాయకులు, మహిళలు పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు.

వాసవి అమ్మని దర్శించుకున్న బూచేపల్లి

విశాలాంధ్ర దర్శి : దర్శి అద్దంకి రోడ్ లోని వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి నిర్వహించారు.

దళితుల ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర-వెలిగండ్ల : దళితుల ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి గోనా ప్రతాప్ కోరారు. బుధవారం కనిగిరి లోని అమరావతి గ్రౌండ్స్ నందు నిర్వహిస్తున్న దళితుల ఆత్మీయ సమావేశానికి రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎమ్మెస్ రాజు విచ్చేయుచున్నందున మండలంలోని దళిత నాయకులు కార్యకర్తలు విరివిగా పాల్గొని దళితులు జరుగుతున్న అన్యాయాలపై ఆయన దృష్టికి తీసుకురావాలని కోరారు ఈ కార్యక్రమంలో కొండు భాస్కర్ రెడ్డి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.